# వేలూరి చంద్రశేఖరం - కాంచనమాల నాటకం - పరిశీలన.

-ఆచార్య జి.అరుణకుమారి.

తెలుగు శాఖ, హైదరాబాదు విశ్వవిద్యాలయం.

(మొదటిసారిగా తెలుగు సాహిత్యలోకానికి ఒక నాటక రచయితను, రచనను పరిచయం చేస్తున్నాను)

**వేలూరి చంద్రశేఖరం - పరిచయం**

వేలూరి చంద్రశేఖరంగారి స్వగ్రామం చిరివాడ, తేలప్రోలు పోస్టు, కృష్ణాజిల్లా. వేలూరి శివరామ శాస్త్రి, వేలూరి సదానంద, వేలూరి సహజానంద వీరి

సోదరులు. చారత్రక ఆధ్యాత్మక రచనలు వీరి అభిరుచి. శ్రీఅరవిందుల సాహిత్య దర్శనం గలవారు. సుప్రసిద్ధ తమిళకవి సుబ్రమణ్య భారతితో కలిసి శ్రీ అరవిందుల వారితో సాయంకాలపు చర్చలలో(Evening talks) పాల్గొనేవారు. అంతర్ముఖత్వం వీరి స్వభావం. హైదరాబాద్ వాసులకు శ్రీఅరవిందుని తాత్విక దర్శనాన్ని కలిగించిన ఘనత వేలూరి కుటుంబానిదే. శ్రీ అరవిందుల సాహిత్యంతో పరిచయం ఉండటం వలన వీరి ఆముద్రిత, ఆసంపూర్ణ ఋగ్వేదరహస్యంలో కొంత భాగాన్ని పూరించి ప్రచురించాను. ఈ గ్రంథ రచనకు స్పూర్తి ఆ తాత్విక సంబంధమే.

**రచనలు:** కాంచనమాల నాటకం, ఆహ్వానం అముద్రిత పద్యకావ్యం(పాండిచ్చేరి ఆశ్రమంలో మూలప్రతి లభ్యం) .

కాంచనమాల ఐదు అంకాల నాటకం. ప్రథమాంకంలో రెండు రంగాలు, ద్వితీయాంకంలో నాలుగు రంగాలు, తృతీయాంకంలో ఐదు రంగాలు, చతుర్థాంకంలో ఆరు రంగాలు, పంచమాంకంలో నాలుగు రంగాలు ఉన్నాయి. ఈ నాటకం 1938లో బందరులో మొదటి సారిగా ప్రదర్శింపబడింది.పలుమార్లు ప్రదర్శనకు నోచుకుంది. 1939లో పుస్తక రూపంలో ప్రచురితమయ్యింది.

కేంద్ర సాహిత్య ఆకాడమీ వారి సమకాలీన భారతీయ సాహిత్యంలో రూపక రచయితలను గురించి ప్రస్తావిస్తూ ఆంధ్రదేశంలో హరిప్రసాదరావు, టి.రాఘువాచారి, స్థానం నరసింహరావుగార్ల వంటి మహానటులు ఉద్భవించారని, మహానాటక కర్తలయిన ధర్మవరం కృష్ణమాచార్యులు, వేదం వేంకటరామశాస్త్రి, పానుగంటి లక్ష్మీనరసింహరావు,

గురజాడ అప్పారావు వంటివారు గతించిన మీదట సమగ్ర ప్రదర్శన యోగ్యమైన నాటకాలు వ్రాసినవారు లేరు అని పేర్కొన్నారు. ఎంత చక్కని నటన అయితే నాటకంలో పసలేదు అని నాటకాంతంలో సామాజికుడు అనుకొవడం జరిగింది.

విశ్వనాథవారి నర్తనశాల, వేలూరివారి కాంచనమాల మంచి సాహిత్య ఖండాలు కాని నటులకు ప్రయోగానుకూలంగా లేవు. ప్రజాభిరుచికి సరిపోలేదు అని కె.రామకోటేశ్వరావు, 'సమకాలీన భారతీయ సాహిత్యము'లో (సాహిత్య అకాడిమీ, న్యూఢిల్లీ, ప్రథమ ముద్రణ, 1965, పుట 185) పేర్కొన్నారు

ప్రయోగాత్మక నాటకాలు ఆవిర్భావం వికాసం అనే పాఠ్యాంశంలో డా॥పి.నరసింహారెడ్డి (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం)ప్రయోగ సౌలభ్యం గురించి ప్రస్తావిస్తూ 1935 నాటికి దేశంలో కాంట్రాక్టు నాటాకాలు పెరిగాయి. 'నాటక ప్రదర్శనలో నిర్లక్ష్యం అనైక్యం పెరిగాయి'. దీనికి వ్యతిరేకంగా సాగిన ఉద్యమంలో కొత్తనాటకాల రచనలు, ప్రయోగాలు వెలశాయి. ఈ దశలో ప్రయోగ దృష్టితో నూతనప్రయోగాలు చేసిన వారిలో గుండిమెడ వేంకట సుబ్బారావు, నండూరి బంగారయ్య (ఈయన 1938లో రాసిన రాజ్యలక్ష్మి నాటకం ద్వారా తొట్టతొలిగా స్త్రీని నాటకాల్లో ప్రవేశపెట్టారు). వేటూరి చంద్రశేఖరం, వింజమూరి శివరామారావు ముఖ్యులు.

నాటక రంగంలో నూతన ప్రయోగాల దశ 1920–30, 1930–35 మధ్యకాలంలో చెప్పుకోదగ్గ మార్పులేదు. 1935–1944 రెండవ దశ. ఈ రెండవ దశలో రచనా ప్రయోగాలు అనేక విధాలుగా జరిగాయి. భారతదేశ భక్తి నాటకాలకు బదులుగా ఆంధ్రోద్యమం, సంఘ సమస్యలు, ప్రయోగ సౌలభ్యం ప్రధానాంశాలుగా నిలిచాయి. ఈ నేపథ్యంలో ప్రయోగింపబడినటువంటిదే వేలూరి చంద్రశేఖరం కాంచనమాల నాటకం. ప్రయోగసౌలభ్యం ఉండే రచనలు చేయాలనే ధ్యేయం పైన పేర్కొన్న రచయితలలోని సామాన్య లక్షణం.

**కాంచనమాల నాటకం:-** అశోకుని కడపటి భార్య తిష్యరక్షిత. అశోకుని మొదటి భార్య ధర్మరక్షిత (పరిష్య రక్షిత) కుమారుడైన కుణాళుని ప్రేమించి తిరస్కరింపబడి, పగబట్టి, అతని కన్నులు పీకించిన విషాదగాథే ఈ నాటక ఇతివృత్తం. ఈ నాటకం 1938లో బందరులో ప్రదర్శింపబడి తెలుగు నాటక ప్రయోగంలో ఒక నూతనాధ్యాయాన్ని ప్రారంభించింది. క్రీ.పూ.3వ శతాబ్దంలో పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకొని మగధ సామ్రాజ్యాన్ని పరిపాలించిన అశోక చక్రవర్తి కుమారుడు కుణాళునికి అతని పినతల్లి తిష్యరక్షకు నడుమ జరిగిన సంఘటనను ప్రదర్శిస్తుంది. భారతదేశంలో ప్రాచీన పాళీభాషలో రచింపబడిన కుణాళుని కథే సారంగధర కథగా మలచినట్లు కనిపిస్తుంది.బౌద్ధ జాతక కథలలో కుణాళ జాతకమనే పేరుతో కథ కనిపిస్తుంది. పాళీ భాషలో క్రీ.పూ. మూడవ శతాబ్దంలో కుణాలావధానము, బైబిలో యోసేఫ్ కథ (ఆ.కాం.అధ్యాయం 37,వచనం 36), ఖురాన్‌లో యూసఫ్ జులేఖా కథ కుణాళుని కథను, సారంగధర కథను తలపింపజేస్తుంది. భారతీయ సాహిత్యంలో ఈ కథా నేపధ్యం సామాన్యంగా కన్పిస్తుంది. తెలుగు సాహిత్యంలో 'అశోక మహరాజు చరిత్ర'(రచయిత పేరు తెలియదు) గ్రంథంలో క్రీ.శ 7వ శతాబ్దంలో భారతాదేశాన్ని సందర్శించిన పాశ్చాత్యుని అభిప్రాయం ప్రకారం కుణాళిని కళ్ళు తొలగింపబడిన ప్రాంతంగా తక్షశిలను గురించి **యాత్రా చరిత్ర**లో పేర్కొన్నారు.

శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి రాజరాజు(1944)నాటకంలోని కథ సారంగధర కథ. ఈ నాటకంలో ఒథెల్లోలోని ఇయాగో పద్ధతిని అనుసరించి మంత్రుల్ని చిత్రించారు. కోడలు కావలసిన స్త్రీని (చిత్రాంగిని)రాజరాజు పెళ్లాడిన కారణంగా కథ మలుపు తిరుగుతుంది.

శ్రీ కరుటూరి సత్యనారాయణ తిష్యరక్షిత పద్యకావ్యం యథావిధంగా కాంచనమాల మూలకథను అనుసరించి రాసినటువంటిదే.

యన్.మునిరత్నం 'చరిత్రలో చినిగిన పుట' నాటికలో అశోకుని చరిత్రకు భంగం వాటిల్లుతుందేమోనని చరిత్ర పుటలలో తిష్యరక్షిత వృత్తాంత్తం తోలగిపోయిన విధానాన్ని సూచించారు.

తెలుగు సాహిత్యంలో చోటుచేసుకున్న కాంచనమాలకు మూలం వంగ భాషలో కాంచనమాల నవల. 10-11వ శతాబ్దంలో బౌద్ధమత మహాయానం నుండి చీలిన ఒక శాఖ సహజయానం. సహజ యానానికి చెందిన సిద్ధాచార్యులు 10-11వ శతాబ్దంల మధ్యనాటి వాడుకభాషలో చర్యాపదాలు అనే సహజయాన చర్యలను రచించారు. మహామహోపాధ్యాయ హరప్రసాదశాస్త్రి ఈ చర్యాపదాలను నేపాలు గ్రంథాలయం నుండి సంపాదించి 1916లో ప్రచురించారు. బౌద్ధ సాహిత్యాన్ని బెంగాలిలో తొలిసాహిత్య రచనలుగా పేర్కొన్నారు. దీనిని అంగీకరించని వారూ ఉన్నారు. తెలుగు సాహిత్యంలో చోటుచేసుకున్న కాంచనమాలకు మూలం వంగ భాషలో కాంచనమాల నవల. దీనిని తల్లావజ్ఝల శివశంకరశాస్త్రి తెలుగులో అనువాదం చేశారు.

కాంచనమాల నవల భూమికలో మహావిద్వాంసుడగు శ్రీహర ప్రసాదశాస్త్రి సంస్కృత గద్యకావ్య నిర్మాతల రీతిలో ఈ ఆఖ్యాయికను రచించారు. దీనిలోని ప్రధాన పాత్రలన్నీ పూర్వం మగధ సామ్రాజ్యమంలో సంచరించినవే. ఈ ఆఖ్యాయిక 1884వ సంవత్సరంలో శ్రీ సంజీవచంద్ర ఛటోపాధ్యాయ సంపాదితమైన వంగదర్శన పత్రికలో ప్రకటితయ్యింది. తరువాత 30 సంవత్సరాలకుగాని పుస్తకరూపం దాల్చలేదు. శ్రీహర ప్రసాదశాస్త్రిగారి 'వాల్మీకి విజయం' తెలుగులోకి పరివర్తితమయ్యింది. మనసు కవి ఆత్రేయ రచించిన ఆశోకసామ్రాట్టు నాటకంలో పరిణతి చెందిన ఆశోకుడిని, ఇంకా యుద్ధమా అని విరక్తి చెంది బౌద్ధ ధర్మాన్ని స్వీకరించిన తిష్యరక్షితను చూడవచ్చు. ఆ కాలంనాటి వైద్య విశ్వాసాలను(నేత్రోత్పాటన, నేత్రలాభ వృత్తాంతం) కాంచనమాల నవలలో గమనించవచ్చు.

అశోకచక్రవర్తి గురించి వచ్చిన నాటకాలు రెండూ స్వతంత్రాలు. వీటికి మూలం బెంగాలీ నుండి అనువదింపబడిన కాంచనమాల అనే వచన గ్రంథం. ఈ నవలను అనుసరించే చిత్రాంగి సారంగధరుల కథ తర్వాత కాలంలో పుట్టిందని పెద్దలు చెబుతారు. అశోకుడు, కుణాలుడు ఈ కథలోని చారిత్రక పురుషులు.

అశోకుడు కళింగ యుద్ధం చేసిన ప్రస్తావన, ఇతడు బౌద్ధమతాన్ని స్వీకరించి అహింసావ్రతాన్ని చేపట్టిన విషయం ఈ నాటకాల్లో ఉన్నాయి. 'అశోకరాజ్యము' అశోకుని కళింగయుద్ధం, బౌద్ధమత వ్యాప్తి కోసం పాటుపడటం, తత్ఫలితంగా రాజ్యాంగం దెబ్బతినడం మొదలైన విషయాలు విపులంగా ఉన్నాయి. ఈ నాటక రచయిత దీనికి ప్రజావిప్లవాన్ని కూడా చేర్చారు. ప్రజావిప్లవ కారణాలను శాస్త్రీయంగా చూపించారు. ఇదే విధంగా అశోకుని కడపటి భార్య అయిన తిష్యరక్షిత అతడి కుమారుడైన కుణాలుణ్ని వలచి భంగపడ్డ విషయాన్ని ఈ రచయిత లిద్దరూ తమ నాటక రచనకు ప్రధానాంశంగా గ్రహించారు. తిష్య కళింగ రాజ పుత్రిక అని శేషుబాబుగారు తెలిపారు. మొత్తం మీద అశోకరాజ్యవే ఎక్కువ చారిత్రకాంశాలతో కూడి ఉంది. కాంచనమాల నాటకం ఐతిహ్య ప్రధానంగా సాగింది.

వేలూరివారి రచన రసవంతంగా సాగినా శేషుబాబుగారి రచన గేయాలతో, పద్యాలతో మరింత ఆసక్తి కరంగా సాగింది. కుణాలుని పాత్ర పోషణలో శేషుబాబుగారు, కాంచనమాల పాత్ర పోషణలో వేలూరివారు ప్రత్యేకతను సంతరించుకున్నారు. ( డా॥పి.వెంకటరామశాస్త్రి తెలుగులో చారిత్రక నాటకాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయం.పి.హెచ్.డి. 1994,ప్రథమ ముద్రణ 1996, పుట. 19)

గ్రీకు విషాదనాటక కర్తల త్రయం-ఇస్కిలస్, సోఫోక్లిజ్, యురిపిడస్. గ్రీకు విషాదాంత నాటక రచయిత యూరిపిడస్ (EURIPIDES) క్రీస్తుపూర్వం 484-406 కాలంనాటివాడు.గ్రీకు నాటకం హిప్పోలిటిస్ ( HIPPOLITUS) ను రచించినది ఇతడే. ఈ నాటకాన్ని ఆధారంగా చేసుకుని రాసీన్(JEAN RACINE.1639 - 1699 ) అనే ఫ్రెంచ్ నాటక రచయిత ఫేద్రో(PHEDRE)/ఫీడ్రా నాటకాన్ని 1677లో ఫ్రాన్స్‌లో ప్రదర్శించారు. నాలుగు పాత్రలతో నడిచే కథ, థిసియాన్‌రాజు కొడుకు హిప్పోలిటస్ అరిసియాను ప్రేమిస్తాడు. మారుడు తల్లి ఫీడ్రా

హిప్పొలిటస్‌ని ప్రేమిస్తుంది. రామాయణంలో మందర వంటి పాత్ర ఓయనోన్ ఫీడ్రాకు చెడు అలోచనలకు ప్రోత్సాహాన్నిస్తుంది. రాజు థిసియాన్ నెప్ట్యూన్ దేవుడిని

శిక్షించమని కోరగా సముద్ర దేవత హిప్పోలిటస్‌ని మింగి వేస్తుంది. పనామె సముద్రంలో మునిగి చనిపోతుంది. రాణి విషం సేవించి మరణిస్తుంది. సోఫోక్లిస్ క్రీస్తుపూర్వం 497- 406 కాలంనాటి వాడు. గ్రీకు రచయిత సోఫోక్లిస్ ఇడిపస్ రెక్స్ నాటకాన్ని కావ్య రూపంలో రాసాడు. లియస్ రాజుకు భవిష్యవాణి చెప్తుంది. నీకు పుట్టబోయె కొడుకు నిన్ను చంపుతాడని పిల్లవాడిని భటులు పొలంలో వదిలేస్తే గొర్రెల కాపరి పెంచుతాడు. ఒక చెప్పు వేసుకొని ఒకడు వస్తాడు. సిటిగాడ్ స్పిన్క్స్ (పిట్ట+మనిషి+సింహం) ఆకారంగల వాటిని చంపి మరీ వస్తాడని భవిష్యవాణి అంటుంది. పనికోసం పిల్లవాడు వస్తుండగా రాజు కూడ ఎదురు పడి వంతెనపైకి వస్తారు. పిల్లవాడి చెప్పు ఒకటి నీటిలో పడిపోతుంది. ఇద్దరు వెళ్లడానికి వీలులేని వంతెన కాబట్టి స్పిన్క్స్ కూర్చుని ప్రశ్నిస్తుంది. సమాధానం చెప్తే స్పిన్క్స్ భస్మం అయిపోతుంది. చెప్పక పోతే అతడిని తిని వేస్తానంటుంది. నాలుగుకాళ్లతో నడిచేది రెండు కాళ్లతో నడిచేది మూడు కాళ్లతో నడిచేది ఎవరని ప్రశ్నిస్తుంది. మనిషని జవాబు చెప్పి తానే రాజవుతాడు. రాజును చంపి అతని భార్యను వివాహం చేసుకొని పిల్లల్ని కంటాడు. ఊరిలో ప్లేగు విజృంభిస్తుంది.దానికి కారణమేమని విచారించగా అపవిత్ర సంబంధాల వలన జరగకూడనిది జరిగినదని అందుకే ప్లేగు వ్యాధి విజృంభించిందని తెలుసుకుంటాడు. విచారింపగా తల్లినే వివాహం చేసుకున్నట్లు తెలిసి కళ్లు పోడుచుకుని చనిపోతాడు. తల్లి జూకాస్ట కూడా చనిపోతుంది.


ఈ రెండు నాటకాల కథా వస్తువు రాచరిక వ్యవస్థకు నిదర్శనం. ఈరెండునాటకాల్లో నాయకుడు, తండ్రి, తల్లి పాత్రలు సాధారణం. మాతృస్వామ్య వ్యవస్థ, పితృస్వామ్య వ్యవస్థకు మధ్యకాలాన్ని సూచిస్తుందనవచ్చు. మానవ సంబంధాలను గురించి ప్రస్తావించే కథలు, ఆ సంబంధాల సక్రమ పద్ధతిని నిరూపించేవిగా కన్పిస్తాయి. గ్రీకు ట్రాజెడీకు ఒక విశిష్ట లక్షణ ప్రక్రియను ఏర్పరిచినవాడు అరిస్టాటిల్ (Hinesis అనుకరణ). 15వ శతాబ్దానికి చెందిన గౌరన నవనాథ చరిత్రం అనే ద్విపద కావ్యంలో సారంగధర కథను ప్రస్తావించాడు. 18వ శతాబ్దంలో కూచిమంచి తిమ్మకవి సారంగధర చరిత్రము ద్విపదకావ్యాన్ని రచించాడు.

క్రీ.పూ. 2వ శతాబ్దం నాటికే నాటకశాలలు ఉన్నాయని సింధు లోయలోని హరప్పా మోహంజదారో దగ్గర లభించిన ఆధారాలను బట్టి తెలుస్తుంది. భరతముని క్రీ.పూ. 2వ శతాబ్దం వాడని అరిస్టాటిల్ కంటే సుమారు రెండు శతాబ్దాలు అర్వాచీనుడని తెలుస్తుంది. వాల్మీకి రామాయణంలో వధూనాటక ప్రసక్తి, పతంజలి మహాభాష్యంలో కంస వధ, బలిబంధనం అనే నాటకాల ప్రసక్తి పాణినీయంలో క్రీ.పూ.6వ శతాబ్దంలో రూపకోపస్థితి గురించి కొన్ని సూచనలున్నాయి. ట్రాజెడీని త్రాసదము అంటారు. విషాధనాటకాలు గంభీరంగా ఉండాలి. వర్ణనాత్మకంగా కాక క్రియాత్మకంగా ఉండాలి. అది భయం, అనుకంప మూలంగా మనస్సులను క్షాళనం చేసి ఈ ఉద్వేగాల నుండి విముక్తి (Cathersies) కలిగించాలి. అరిస్టాటిల్ చెప్పిన లక్షణమిది.

ధర్మాధర్మ సంఘర్షణలు పెట్టి మానవ మనోధర్మాలను నిరూపించి ధర్మాచరణ పథంలో ఉన్న ఆటంకాలను పోగొట్టి ధైర్యాన్ని పురికొల్పడమే గ్రీకు విషాదాంత నాటకాల పరమార్థం. భయం, దయా భావాలతో మన తలపులకంటిన పెంటను కడిగి వేయునదే గ్రీకుత్రాసద నిర్వచనం. త్రాసద విషాద నాటకంలో మూడు భాగాలుంటాయి. మొదటి భాగంలో నాయకుని గురుదర్శనం, మొదటి భాగం తుదిలోనూ, రెండవ భాగంలోనూ, నాయకునికి విపత్తు కలగడం, మూడవ భాగంలో నాయకుని విముక్తిగాని, అంతంగాని ఉంటుంది. భారతీయులకు విషాదం పనికిరాదు. కాబట్టి మంగళాన్నే స్వీకరించారు. ఇది భారతీయ ఆదర్శం.

**ఉపయుక్త గ్రంథసూచి:**

1. డా॥పి.వెంకటరామశాస్త్రి-తెలుగులో చారిత్రక నాటకాలు
2. కె.రామకోటేశ్వరరావు - తెలుగు సాహిత్యం, సమకాలీక భారతీయ సాహిత్యం, సాహిత్య అకాడమి న్యూఢిల్లీ
3. విజ్ఞాన సర్వస్వం, తెలుగు విశ్వ విధ్యాలయం



**శ్రీవేలూరి చంద్రశేఖరం**

శ్రీ అరవిందుడు.

కాంచి ధన్యుండ నైతి నగాధ జలధి,
నైతి ధన్యుండఁ జూచి యనంత గగన;
మహాహా! యరవింద నీదు పాదారవింద
యుగళి వీక్షించి పరమ ధన్యుండ నైతి!

అరవిందయతిథివి నేలపై నవతరించి
నాఁడు వేజ్యోతి బింబము విడిచి నీవు
తమము నిండిన యీనేల త్రొక్కి మెడఁద
వెలుఁగు పూరము తోడఁ బ్లావితము నేయ!

హృదయమా! యేమి గీతి నర్పింతు నిట్టి
యరవిందయతిథికి? నేమి జోహారు వుపలుకు
లో రసన నీవు పలుకంగ నేరు, తోస్త
రమ్మికి! యేమి స్తంభమగా నంబునైతు?

ప్రశాంతి పౌనపు గీతి, నిష్పంద కాంతి
వ్రతమెుగులార జ్యోతి సాహో వ్యనుసుల,
రూపు గైకొన్న యీ జ్యోతిర్మోల నిలుప
నదిమె యనురూపమైన కట్టె యుర్వరాంబు!

-శ్రీ వేలూరి చంద్రశేఖరం